# ఫాంటసీ

## విశ్వసాయి

A

అడల్ట్స్ ఓ

వాడితేగాని తగ్గవంటున్నారు డాక్టర్లు. గర్భిణీని కదా యాంటీబయాటిక్స్ ఎక్కువ వాడకూడదట. ఏమయితేనేం ఇప్పటివరకు వెయ్యిరూపాయలు వదిలేయ్. ఇప్పుడిప్పుడే తగ్గుముఖం ప... తున్నాయ్. ఫ్యాన్సీ ఆర్టికల్స్ ఇంకెప్పుడూ కొనకూడదని బుద్ధొచ్చింది. ఇంట్లో అతివిలువైన నగనట్రా ఉన్నా ఫాన్సీ కోసం ప్రాకులాడడం నా ఖర్మమే. ఆర్టికల్స్‌లోనే కాదండోయ్. మనుషుల్లో కూడా ఫాంటసీ గాళ్లు

విశాఖపట్నం ...షన్ నుంచి దుర్గ్ వెళ్లే పాసిం
జర్ రైలు బయల్దే... డానికి సిద్ధంగా ...ంది. విశ్వప్ర
యత్నం మీద ఒలి...పిక్‌లో గోల్డ్‌మెడల్ కొట్టేయ
చ్చేమోగాని, పాసిం... జర్ రైల్లో సీటు సంపాదిం
చడం, అందులో... గా కిటికీ ప్రక్క సంపాదించడం
బహుదుర్లభం. సీ... టుకోసం ఆరాటపడుతూంటే
ఓ అమ్మాయి సీట... ఆఫర్ చేసింది. అందులోనూ
కిటికీపక్క. నక్క... తొక్కివచ్చానేమో అను
కున్నా. ఈ బోగీ
నిండా కూరగాయ...లు
అమ్ముకునే వాళ్ళు
వ్యాపారస్తులు,
కూలీలు, చిన్నాపె...
ఉద్యోగస్తులతో కి...కి
టలాడిపోతోంది.



ఎవరెవరో ఆరుగురు క్యా...
జీలు పట్టుకుని ఆమె చుట్టూ
చేరారు. వారంతా కొలీగ్సని,
వాళ్ళ మాటలు బట్టి అర్థమ
యింది. ఆవగింజనుంచి అ...
బాంబు వరకు, ఆఫీసులో ...
డరు అప్పన్న దగ్గర్నుండి,
యు.ఎన్.ఓ, కోఫీ అన్నన్ గ...
వరకూ, వాళ్ల మాటల్లో దొ...తు
న్నాయి. విశాఖఉక్కు ప్రయి...టీక
రణ నుంచి ఫిజీ సంక్షోభం ...కు
పరిష్కారమార్గాలు కుప్పలు ...ప్ప
లుగా వాళ్ళదగ్గర ఉన్నాయి.

వాటిని అంతగా నేను ప...
చుకోలేదు. ఎందుకంటే అవి ...
సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న...
కావు. పదిమందికీ అంగీకా...యో
గ్యము కాకపోవచ్చు. నా దృ...ంతా
ఎదురుగా కూర్చొన్న జీనియ...
కోమలాంగి మీద. చేతిలో ఉ...
నా భార్య ఉత్తరం మీద. ఉత్త...ం విప్పాను.

ప్రియమైన శ్రీవారికి,

ఈ మధ్య ఓ ఫంక్షన్‌కి వె...ళ్ళాలని రెండువందల రూపాయలు పెట్టి వజ్రా
ల్లాంటి రాళ్ళు పొదిగిన రోల్డ్ ...ల్డ్ నక్లెస్ కొన్నాను. చూడటానికి ఒరిజినల్
కంటే చాలా బాగుంది. ఫంక్ష...కి వేసుకుని వెళ్ళివచ్చేసరికల్లా మెడనిండా
దురదతో పెద్దపెద్ద కురుపు... వచ్చేసాయి. యాంటీబయాటిక్స్ ఎక్కువగా

న్నారు. ఈ మధ్య సర్వేలకని క్రొత్త ప్రదేశాల కెళ్తున్నానని వ్రాశారు గారు. బహువ రాక్.

ఈ రోజుకి ఇక 'సె' 'లవ్వా' సరి. ఉంటా, శ్రీవారూ, 'మతి' సాయి సుధ.

ఉత్తరం మడిచి జేబులో త్రోసాను. కంటకాపల్లి స్టేషన్‌లో రైలాగింది. జనాలు చాలా పల్చబడ్డారు. మామిడిపళ్ళు, తోటిముంజెలు పోటాపోటీగా అమ్ముడవుతున్నాయి. అరడజను మామిడిపళ్ళు పదిహేను రూపాయలకి తీసుకుంటూంటే, తనకోసం కూడా తీసుకోమంది. ఎదురుగా ఉన్న అమ్మాయి.

చెరుకో పాలిథీన్ సంచిలో పళ్ళు ఇచ్చాడు. తనే అందుకుని ప్రక్కనపెట్టింది. తనూ డబ్బులు ఇచ్చేసి, ఎదురుగా తన పర్సుని బ్యాగ్‌లోకి తోయడానికి సిగ్గుపడి, ఆ పాలిథీన్ సంచిలోకి తోసేసింది. మామిడిపళ్ల ధర్మమా అంటూ మాటలు కలిసినాయ్.

"వచ్చిన దగ్గర్నుండి, నన్నే అబ్జర్వ్ చేస్తున్నారు గదా! నాలో ఏంచూస్తున్నారు? అడిగింది.

"ఊహు. ఏం లేదు"

"చెప్పండి. ఫర్వాలేదు"

"ఓ.కే. మీకు చిన్నమెల్లుంది అంటే అదృష్ట జాతకులన్నమాట. అవునా?"

"అవును"

"మీ నవ్వు క్లోజప్ మోడల్ కంటే బాగుంది. అంటే ఇట్టే ఆకర్షించే తత్వం కలిగిఉన్నారన్న మాట"

"ఏమో? నాకెలా తెలుస్తుంది?"

"కాకపోతే, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరికి మొట్టికాయలు పెడుతున్నా ఎవరూ నోరుమెదపడం లేదంటే అర్థం ఏంటి?"

"ఏమో! మీకే తెలియాలి"

"విశాలమైన నుదురు, బూరెల్లాంటి బుగ్గలు చెప్పకనే చెబుతున్నాయి అలసట ఎరుగని ఉద్యోగమని"

"అవును. నిజమే. ఇంతకీ మీరేం చేస్తున్నారు?"

"ఐ.ఓ.ఎల్ లో ప్లాంట్ మేనేజర్ని. విజయనగరం సరౌండింగ్స్‌లో ప్లాంట్ కన్‌స్ట్రక్షన్ కోసం సర్వే జరుపుతున్నాను"

"మీకు మ్యారేజ్ అయ్యిందా?"

"అయింది. ఆమెకి హైద్రాబాద్‌లో జాబ్. అక్కడే పేరెంట్స్ తో ఉంటుంది. నేనే మంత్లీ వెళ్లి వస్తుంటాను"

"నాగురించి ఇంకా ఏం పరిశోధించారో చెప్పండి"

"కోటేరులాంటి ముక్కు అంటే ముక్కుకి సూటిగా పోయేవారని."

"ఇది కూడా నిజమే"

"శోభనలాంటి పర్సనాలిటీ, మీ క్యారెక్టర్‌ని తెలియజేస్తోంది."

"నా క్యారెక్టర్ ఎలాంటిది"

చెప్పబోతుండగా...విజయనగరం స్టేషన్‌లో



## పెళ్ళయితే బీ.పీ దూరం

పెళ్ళయినవారికి బీ.పీ దూరంగా ఉంటుందంటున్నారు న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు. బ్యాచిలర్స్‌తో పోలిస్తే పెళ్లయిన వాళ్ళకి ఆరోగ్యపరమైన ఇబ్బందులు తక్కువని పరిశోధకులు చెబుతున్నారు. వందమంది జంటలపై పరిశోధన చేసిన డాక్టర్లు వారిలో 65శాతం మంది రక్తపోటుకు దూరంగా ఉన్నారని తేల్చారు. అలాగే వీరిలో 22శాతం మందికి గుండెజబ్బులు వంటివి సోకే ప్రమాదం తక్కువగా వున్నట్లు తేల్చిచెప్పారు. వైవాహిక జీవితం వల్ల ఆరోగ్యభద్రత, ఒక విధమైన డిసిప్లిన్ అన్ని విషయాలలోను అలవడుతుందని వారంటున్నారు. అందుకే ఒంటరిగా ఉన్నవారు పెళ్ళి గురించి ఆలోచించడం మంచిదని సలహా ఇస్తున్నారు.

రైలాగింది. మామిడిపళ్ళున్న నా సంచి తీసుకుని రూంకి వెళ్ళి పళ్ళు బయటికి తీయగా, అందులో తన పర్సు కన్పించింది. పర్సు ఓపెన్ చేసా. ... రూపాయల నోటు, రైల్వేపాసు ఉన్నాయి. మర్నాడు డ్యూటీకి వెళ్ళడానికి పాస్ అవసరం కాబట్టి వెళ్ళి ఇచ్చేయాలనిపించింది. మగమనసు కదా, ... ఇంటిమనిసిని కూడా పెంచుకోవచ్చనిపించింది. స్నానపానాదులయ్యేసరికి బాగా చీకటిపడింది. ఆమె ఇంటికెళ్ళాను, పాస్‌లో ఉన్న అడ్రస్ ఆధారంగా. స్టేషన్ ప్రక్కనే ఉన్న లేబర్‌కాలనీ అది.

"మీ అమ్మాయి ఉందాండీ? బయటకూర్చున్న పెద్దావిడని అడిగాను.

"ఎవరు బాబూ మీరు?"

"ఇందాక రైల్లో సంచీలు మారిపోయాయి. అందులో మీ అమ్మాయి పర్సుంటే ఇచ్చేద్దామని వచ్చాను"

"ఆ పర్సేది?"

బయటకు తీయగానే, తీసుకుని తెరిచిచూసింది.

"గొలుసేది నాయినా?"

"గొలుసుటేండి? మీ అమ్మాయిని పిలవండి"

"అమ్మాయెందుకు? గొలుసిస్తావా, నలుగుర్ని పిలిచి గొడవచేయమంటావా?"

"పిలిస్తే పిలవండి, గొలుసు సంగతి నాకు తెలీదు" ధైర్యంగా చెప్పాను.

అంతే, ఆమె పెట్టిన పెనుకేకకి జనం మూగిపోయారు. ఆమె కూడా వచ్చింది.

ఆమెను చూడగానే సగం ప్రాణాలు తిరిగివచ్చినట్లయింది. "రేపు డ్యూటీకి వెళ్ళటం ఇబ్బందవుతుందని మీ పర్సు పట్టుకువస్తే, ఈమె గొలుసంటుందేంటండి? మీరేనా చెప్పండి, ప్లీజ్ "అన్నాను రిక్వెస్టింగ్‌గా.

"పర్సులో గొలుసు లేదా? "ఆశ్చర్యంగాను, అమాయకంగాను అడిగేసరికి, నోట్లో పచ్చివెలక్కాయ పడ్డటనిపించింది.

అంతా కాకుల్లా చుట్టూ చేరి నానా రభస చేస్తున్నారు.

"వోయ్, గొలిసిస్తావా? దాని ఖరీదైనా ఇస్తావా? చెప్పు లేకపోతే చితకబాది స్టేషన్‌కి అప్పజెప్తాం" అన్నాడొకడు.

నా నరాల్లో వణుకు ప్రారంభమైంది. ముచ్చెమటలు పడ్తున్నాయి. పుణ్యానికిపోతే పాపం వచ్చినట్లు. ఇంటిమనిసికి పోతే వంటికి మసి అంటుకున్నట్లు, నేరకపోయి వచ్చాను. ఇప్పుడెలా? అనుకుంటూండగా

ఒకడొచ్చి షర్ట్ పట్టుకుని ఏదో అనబోతూంటే తనే అడ్డుపడి, "అతన్నేమనకండి, గొలుసు ఖరీదు నాలుగువేలు ఇచ్చేస్తారు. ఇప్పుడివ్వలేకపోతే నోటు వ్రాసి ఇస్తారు" అని నా తరపున హామీ గుప్పించింది.

కృష్ణుడు లేని కురుక్షేత్రం నుంచి బయటపడకపోతే చావుదెబ్బలు తప్పవని, ఆ హామీ పాటించడం తప్పనిసరి అనిపించి, తలాడించి బయటపడ్డాను.

డబ్బుకోసం ఇంత నీచానికి దిగజారుతారా మనుషులు! ఎంతటి వ్యవంచన. శ్రీమతి చెప్పకనే చెప్పింది మనుషుల్లో కూడా ఫాంటసీగా వుంటారని. అర్థం చేసుకోలేకపోయాను. రాత్రంతా నిద్ర పట్టలేదు. తెగ మథనపడ్డాను.

మరుసటి రోజు సాయంత్రం రూంకి వచ్చేసరికల్లా రూములో ఒక కవరు పడి ఉంది. విప్పాను.

సర్, డబ్బు కోసం ఎంత నీచానికి వడికట్టిందిది అనుకుంటున్నారు కదూ. లేదండి, మీకు తొందరెక్కువ. తొందరపడి అలాంటి డెసిషన్ తీసుకోకండి. నా కొలీగ్ కూతురికి డబ్బు చేస్తే తప్పనిసరి పరిస్థితుల్లో సెవెన్‌హిల్స్‌లో జాయిన్ చేయటం కోసం నా గొలుసు తాకట్టు పెట్టి డబ్బు తెచ్చాను. ఇంట్లో తెలిస్తే నానా గొడవ జరుగుతుందని భయపడి, మీరు తొందరపడి ఇంటికే పర్సు తీసుకువస్తారని ఊహించలేక, అంచి తారుమారయినప్పుడు పర్సు, అందులో గొలుసు ఉండిపోయాయని అబద్ధంచెప్పాను. మీ తొందరపాటు వల్లే ఇంత అనర్థం జరిగింది అయినా ఓ ఆడపిల్ల ఇంటికి అలా రాత్రిళ్లు రావచ్చా? మా అమ్మ వట్టి డబ్బు మనిషి. గ్రీ పైసాకి నన్ను కూడా ఇలాగే నిలదీస్తుంది.

మీకు జరిగిన అవమానానికి నన్ను క్షమించండి. మీ అనుమానం నాదిగా భావించి గొలుసు విడిపించి ఇంట్లో ఇచ్చేస్తున్నాను. మీరొస్తే నోటు ఇప్పించేస్తాను. ఈ సాయంత్రం వచ్చి ''నన్ను క్షమించేను'' అని చెప్పేవరకు భోజనం కూడా చేయను. సదా మీ స్నేహాన్ని కోరుకుంటూ మీ రాకకై అనుక్షణం ఎదురుచూసే,

మీ పిచ్చిది

లెటర్ చదివాక, నామనసు ద్రవించిపోయింది. తప్పునేను చేసి, ఆమెను నిందించి మహాపాపం చేసాను. పాపం, తనుకూడా ఇలా జరుగుతుందని అనుకుని ఉండదు.

సాయంత్రం తన ఇంటికి వెళ్ళాను. వీధి దీపాలు ఇంకా వెయ్యనట్లుంది, చీకటిగా ఉందా ప్రాంతం.

''ఏవండీ!'' బయటకూర్చున్న ఆ పెద్దావిడ్ని ఉద్దేశించి అన్నాను.

''రండి బాబు, మీ కాళ్లకు మొక్కుతాను, నిన్న జరిగిన పొరపాటుకు మంచిమనసు చేసుకుని నన్ను క్షమించండి'' అంటూ వంగబోతుంటే

దూరంగా జరిగి ''నేనేం అనుకోలేదండి, మీ స్థితిలో నేనున్నా అలా చేసేవాడ్ని. పెద్దవారు, ఏం బాధపడకండి'' అన్నాను.

''అమ్మడూ ''మెల్లగా పిలిచింది కూతుర్ననుకుంటా.

తెల్లని నైటీలో, నల్లని శిగలో తెల్లని మల్లెదండ గుబాళింపుతో, కమ్మని నవ్వుతో. యాభయ్యవ మిస్ యూనివర్స్‌లా వయ్యారం ఒలకబోస్తూ లోపలనుండి వచ్చింది.

''అల్లుడిగార్ని లోపలికి తీసుకెళ్లమ్మా''అందావిడ.

నన్నే, పులకరించిపోయింది నామనసు. మరుక్షణమే ఏం సంబంధం ఇది. ఎవరికి అల్లుడ్ని ఎలాంటి అల్లుడ్ని? గుండె గుభేలుమంది.

రండి అంటూ కుడిచేయినందుకుని లోనికి తీసుకొనిపోయింది. ఆ స్పర్శతో నానరాల్లో వెచ్చని నెత్తురు జరజరమంటూ జారుతున్నట్లు అన్పించింది. వళ్లంతా పులకరింతలు ప్రాకి త్రుళ్లిపడేలా చేసింది.

మా వెనుకగా వచ్చిన ఆవిడ, ''అమ్మా! అల్లుడిగార్కి వేడివేడిగా గారెలు, మాంసంకూర పెట్టమ్మా'' అంది ఆప్యాయంగా.

నాలో ఉచ్ఛ్వాస, నిశ్వాసాల స్థాయి పెరిగింది.

నన్ను ఇరుకాతి ఇరుకైన గదిలోకి తీసుకెళ్ళి మంచంపై కూర్చోబెట్టి, వాటిని తీసుకొచ్చి ముందుంచింది తను.

''ఎందుకోయ్ ఇవన్నీను'అన్నా.

''అల్లుడి మర్యాద, మొట్టమొదటిసారిగా ఇంట్లో అడుగుపెట్టారుగా, తినండి'' అంది గోముగా.

''వద్దు, ప్లీజ్''

''నామీదింకా కోపమా? నన్ను క్షమించనే లేదా?''బుంగమూతి పెట్టి అలకవహించింది.

''నోనో..మన మధ్య క్షమపణ లెందుకు? నువ్వేం తప్పు చేసావని?'' ముఖంలో ముఖం పెట్టి అడగవలసి వచ్చింది గది మరింత ఇరుకైంది కాబట్టి.

''అయితే మరేం తినడం లేదు? తినిపించనా?''అంటూ అక్కున చేర్చుకున్నట్లు ప్రక్కన ఒడిలో చేరి కొద్దికొద్దిగా నోటికందించడం ప్రారంభించింది.

ఆ ఆప్యాయత, అనురాగం నన్ను వివశుడ్ని చేసాయ్. మనసంతా నులివెచ్చగా హాయిగా ఉంది. ఆమె చేరువలో బ్రతుకెంత హాపీగా ఉంటుందో అన్పించింది. నాకు తెలియకుండానే నా కుడిచేయి తనని గట్టిగా పెనవేసుకుంది.

''బాబూ,'' ఆప్యాయంగా పిలిచింది ఆ పెద్దావిడ.

''చెప్పండి,''అన్నాను. నే కూర్చున్న పొజిషన్‌లో మార్పు తీసుకురావాలని ప్రయత్నించాను. కాని తను తీసుకురానివ్వలేదు.

''వయసులో ఉన్న ఆడపిల్లఇంటికి పరాయి మగాడిలా వచ్చిపోతుంటే. ఈ లేబరు కుర్రోళ్ళు పది రకాలుగా చెప్పుకోరుటండీ!''

''అవును''

''సంసారులున్న ఇంటిముందు ఇలాంటివి జరిగితే నిప్పులాంటి పిల్లకి పెళ్ళిలా అవుతుందండీ!''

''అవును.''

''అందుకని అదేదో కానిచ్చేస్తే...''

''అదేదో అంటే!?''అన్నాను అయోమయంగా నన్ను విడిచి వుండలేనట్లు తను మరింత అతుక్కుపోయింది నన్ను. నా మనసు, వయసు, చెదరని తన్మయత్వానికి, తరగని తాపానికి లోనైంది.

''అదే బాబు, ఆ పసుపు కొమ్మేదో కన్పిస్తే పిల్లకి సేఫ్టీ. మీరు కూడా వచ్చిపోతూండొచ్చు. ఎవరికి ఎటువంటి అభ్యంతరం ఉండదు. పసుపుతాడు కూడా రెడీగా ఉంది''

ఆవిడ చేతిలో త్రాడుకు వ్రేలాడుతున్న పసుపుకొమ్ము, త్రిశూల్ క్షిపణిలా దూసుకువస్తూండడం కన్పించింది.

రెండోసారి మోసపోవడం. శ్రీమతి హెచ్చరిక అంతకంతకూ చెవుల్లో మార్మోగిపోసాగింది.

